సాక్షి
వైఎస్‌ఆర్ జిల్లా

గురువారం । 7 । మార్చి । 2024



8న వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం

భవిష్యత్ కాలజ్ఞాన కర్త పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబల కల్యాణ వేడుకలకు బ్రహ్మంగారి మఠం సిద్ధమవుతోంది. ఈ నెల 8న కల్యాణం నిర్వహించనున్నారు. - 8లో



అభ్యర్థుల ఎంపికలోనే టీడీపీ ఓటమి

అభ్యర్థులను ఎంపిక చేసుకోవడంలోనే టీడీపీ ఓడిపోయిందని మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పించారు. - 8లో

వాతావరణం

గరిష్టం/కనిష్టం
29.9 /21.6

జిల్లాలో బుధవారం 23.3 – 39.0 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.4 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

– కడప అగ్రికల్చర్

చేయూత.. సాధికారత

ప్రభుత్వం 'నిరుపేదలకు నవరత్నాలు'ద్వారా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. వాటిని అమలు చేసింది. అందులో భాగంగా మహిళల సమగ్రాభివృద్ధి కోసం వైఎస్సార్ చేయూత పథకానికి అంకురార్పణ చేసింది. 45 నుంచి 60 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు నాలుగు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 75 వేలు ఆర్థికసాయం అందించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపట్టింది. ఆ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాలుగో విడత నిధులను నేడు విడుదల చేయనున్నారు.



ఈమె పేరు కోటా హుసేనమ్మ. కాశినాయన మండలం గొంటువారిపల్లెలో నివసిస్తోంది. వైఎస్సార్ చేయూత కింద ఇప్పటికే రూ. 56,250 లబ్ధి చేకూరింది. ఆమె హుసేనయ్య స్వామి మహిళా సంఘం సభ్యురాలిగా ఉంది. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ. 9460 వచ్చింది. దీంతో ఆమె కిరాణా షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. ప్రభుత్వ తోడ్పాటు, ఆర్థిక సహకారం వల్ల ముగ్గురు కుమారులకు పెళ్లిళ్లు చేసినట్లు చెప్పింది. వైఎస్సార్ చేయూత కింద నాల్గవ విడత నిధులను అందుకోబోతున్నందుకు సంతోషం వ్యక్తం చేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.



చీరల వ్యాపారం చేసుకుంటున్న ఈమె పేరు ఉమ్మడి శెట్టి చెన్నమ్మ. బి.కోడూరు మండలం రామసముద్రం గ్రామ వాసి. ఈమె తులసి భవాని మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉంటోంది. ఇప్పటికే ఈమె వైఎస్సార్ చేయూత కింద మూడు విడతల్లో రూ. 56,250 లబ్ధి పొందింది. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద మరో రూ. 6010 సాయం అందింది. ఈ డబ్బుతో ఆమె చీరల వ్యాపారం ప్రారంభించింది. వచ్చే ఆదాయంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఉన్న ముగ్గురు పిల్లల్లో ఒక కుమార్తె వివాహం చేసింది. మరో ఇద్దరు పిల్లలను చదివించుకుంటోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



- ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ప్రయోజనం
- నేడు నాలుగో విడత వైఎస్సార్ చేయూత నిధులు జమ
- లబ్ధిదారుల ఖాతాలకు రూ. 172.06 కోట్లు జమ చేయనున్న సీఎం

కడప రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి నాంది పలికారు. ప్రతి ఒక్కరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నారు. మహిళల సాధికారతకు 'చేయూత'నిచ్చేలా అనేక కార్యక్రమాలకు అంకురార్పణ చేశారు. అందులో భాగంగా వైఎస్సార్ చేయూత కింద చివరిదైన నాలుగో విడత నిధులను నేడు(గురువారం) లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

2020లో చేయూతకు శ్రీకారం

సీఎం వైఎస్ జగన్ 2020 ఆగస్టు 12వ తేదీన అధికారికంగా వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించారు. నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు వయస్సు కలిగిన మహిళలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 18750 చొప్పున వారి ఖాతాల్లో జమ చేశారు. ఇలా నాలుగేళ్లపాటు నాలుగు విడతల్లో ఒకరికి రూ. 75 వేలు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకు మూడు విడతల్లో ఒక్కొక్కరు రూ. 18750 చొప్పున లబ్ధిపొందారు. నాలుగో విడతలో 97,767 మంది రూ. 182.06 కోట్లు పొందనున్నారు.

ఆర్థికంగా ఎదగడానికి సహకారం

ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడమే కాకుండా వ్యాపారుల ద్వారా వారు ఆర్థికంగా ఎదగడానికి తమవంతుగా సహాయ సహకారాలు అందించింది. అందులో భాగంగా రీటైల్, వస్త్ర వ్యాపారంలో గుర్తించిన లబ్ధిదారులకు మద్దతు ఇచ్చేందుకు అమూల్, హిందూస్తాన్ యూనీ లివర్ లిమిటెడ్, రిలయన్స్ రీటైల్, ఐటీసీ లిమిటెడ్, అజియో బిజినెస్ వంటి బహుళజాతి కంపెనీలతో భాగస్వామ్యంగా ఒప్పందాలు కుదుర్చుకుంది. పాడి రైతులకు, పశువుల పెంపకం, పాల సేకరణ, కిరాణా షాపులు, దుస్తుల షాపులు, పండ్లు, కూరగాయలు, చిన్న జీవాలు కొనుగోలు కోసం ఒప్పందాలతోపాటు ఆర్థికసాయం చేయడం ద్వారా చిన్న, మధ్యతరహా వ్యాపారాలు నడుపుకుని జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించింది.

ఇప్పటికే మూడు విడతల ఆర్థిక సహకారం కారణంగా జిల్లా వ్యాప్తంగా 6469 మంది కిరాణా వ్యాపారం, 3546 మంది వస్త్ర వ్యాపారం, 17447 మంది పాడి పరిశ్రమ, 21,092 మంది గొర్రెలు, మేకల ద్వారా, 2429 మంది కోళ్ల పెంపకం ద్వారా, 1182 మంది ఫుడ్ ప్రాడెక్ట్ వల్ల, 30,022 మంది వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా, 14012 మంది సెర్ప్‌తోపాటు ఇతర ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా జీవనోపాధిని మెరుగు పరుచుకున్నారు. దానితోపాటు అదనంగా లబ్ధిదారులకు బ్యాంకులు, స్త్రీ నిధి, స్వయం సహాయక సంఘాల ద్వారా రూ. 431.86 కోట్ల ప్రయోజనం సమకూరింది.

జిల్లాలో వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల వివరాలు

సంవత్సరం	లబ్ధిదారులు	పొందిన మొత్తం (రూ. కోట్లలో)
2020	79,337	148.75
2021	81,061	152.98
2022	91,280	171.15
2024	91,767	172.06

ఆర్థిక ప్రగతికి దోహదం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ చేయూత పథకం నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళల ఆర్థిక ప్రగతికి దోహదపడింది. నాలుగో విడత నిధులను గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనకాపల్లిలో జరిగే కార్యక్రమంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే ప్రధాన ఉద్దేశం. అందుకు ప్రభుత్వం ఎంతగానో దోహదపడింది.

– ఆనంద్‌నాయక్, పీడీ, డీఆర్‌డీఏ, కడప

న్యూస్‌రీల్

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత



చక్రాయపేట : మండలంలోని ఆంజనేయపురానికి చెందిన నారాయణ స్వామికి కాలు విరగడంతో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ సుభహాన్‌బాషా తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న తనకు వలంటీరు పింఛన్ ఇవ్వడం సంతోషంగా ఉందని నారాయణ స్వామి తెలిపారు.ఈ వ్యవస్థలను తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

శైవ క్షేత్రాలకు 250 బస్సులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ శైవ క్షేత్రాలకు 250 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పొలతలకు 120, నిత్యపూజకోన 35, లంకమల 34, అల్లాడుపల్లె దేవలాలు 9, కన్య తీర్థం 7, బి.మఠం 17, జ్యోతి 9, భానుకోట 3, మల్లెంకొండ 4, ఎస్ఎస్‌మఠం 3, ఎ.కోన 5, సంగమేశ్వరానికి 4 బస్సులు నడుస్తాయన్నారు. కడప ఆర్టీసీ బస్టాండులో బస్సుల వివరాలు, ప్రయాణీకుల సమాచారాన్ని తెలియజేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని సైతం ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.

న్యాక్ పీర్ సభ్యుడిగా సుధాకర్‌రెడ్డి



వైవీయూ : నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ సభ్యుడిగా కడప ప్రభుత్వ పురుషుల కళాశాల భౌతికశాస్త్ర ఆచార్యులు డాక్టర్ బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు న్యాక్ డైరెక్టర్ ఆచార్య కన్నబిరన్ గణేశన్ మెయిల్ ద్వారా పంపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీంద్రనాథ్ తెలిపారు. సుధాకర్‌రెడ్డికి ఉన్న బోధన, పరిశోధన అనుభవం, పరిశోధన పత్రాలు, పరిశోధక ప్రాజెక్టులు, పోస్టు డాక్టరల్ అ నుభవం,హెచ్ ఇండెక్స్, గూగుల్ స్కాలర్, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ ఇండెక్స్, ఓఆర్‌సీఐడీ ప్రొఫైల్, ఏడీ ఇండెక్స్, విద్వాన్ ప్రొఫైల్ ఆధారంగా ఈయన్ను న్యాక్ పీర్ టీం మెంబర్‌గా ఎంపికచేశారు.

వీడియో గ్రాఫర్ల బాధ్యతలు కీలకం



మాట్లాడుతున్న జిల్లా మాస్టర్ ట్రైనర్ సురేష్ రెడ్డి

కడప సెవెన్‌రోడ్స్ : ఎన్నికల విధుల్లో భాగంగా వీడియోగ్రాఫర్లు నిర్వర్తించే బాధ్యతలు చాలా కీలకమైనవని, ప్రతి అంశాన్ని కెమెరాలో బంధించాల్సిన అవసరం ఉందని జిల్లా మాస్టర్ ట్రైనర్ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల సందర్భంగా ఎంసీఎంసీ, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎన్నికల విధుల్లో వీడియో గ్రాఫర్ల పాత్ర, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై వీడియోగ్రఫీ టీమ్ నోడల్ అధికారులు సురేష్ రెడ్డి, మల్లికార్జున, ఎక్స్పెండెచర్ నోడల్ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటషన్ ద్వారా వీడియోగ్రాఫర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

రాయలసీమ బాడీబిల్డింగ్ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో ఈనెల 10వ తేదీన న్యూ ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నారు. బుధవారం కడపలోని ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజద్‌బాషా కాంపిటీషన్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాడీబిల్డింగ్ క్రీడలో ప్రముఖులైన షంషీరుద్దీన్ జ్ఞాపకార్థం రాయలసీమస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఎస్. అహ్మద్‌బాషా, ఉమేర్, న్యూ ఆంధ్రా బాడీబిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. న్యామతుల్లా, ఇంతియాజ్, జిల్లా కార్యదర్శి తారీక్ అలీ, ప్రతినిధులు అన్సర్‌అలీ, జైన్, ముక్తియార్, రషీద్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

– జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్ : ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం కడప కలెక్టరేట్ సభా భవనంలో సాధారణ ఎన్నికలు–2024 లకు సంబంధించి ఈఆర్‌ఓలు, సబ్ డివిజనల్ పోలీసు అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ మొదలైన ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌లకు ఎంసీసీ నోడల్ అధికారులు నందన్, సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రెండవ దశ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించాలన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

కడప ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి బుధవారం నిర్వహించిన ప్రథమ సంవత్సర మ్యాథ్స్, బాటనీ, సివిక్స్–1 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా 69 పరీక్షా కేంద్రాల్లో 19054 మంది విద్యార్థులకు 18129 మంది హాజరయ్యారు. జిల్లాలో ఎక్కడ కూడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను ఆర్‌ఐవో బండి వెంకటసుబ్బయ్య, ఇంటర్ పరీక్షల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులరెడ్డి తనిఖీలు నిర్వహించారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

- ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



పులివెందుల : రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సిద్ధం కావాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ పోలీసు అధికారులకు 2వ దశ వర్క్‌షాప్‌లో దిశానిర్దేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఫ్యాక్షన్ గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారాలు సేకరించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వినోద్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, సెక్టార్ పోలీస్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్ సెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి సారించాలి

ఎర్రగుంట్ల : సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ అన్నారు. బుధవారం జువారీ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్ హాల్‌లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో రెండో దశ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జమ్మలమడుగు డీఎస్పీ టీడీ యశ్వంత్ , సీఐలు ఎస్ఐలు, సెక్టార్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మైదుకూరు డీఎస్పీగా వెంకటేశులు



మైదుకూరు : మైదుకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారిగా టి.వెంకటేశులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1995 బ్యాచ్‌కి చెందిన అధికారి. మైదుకూరు డీఎస్పీగా ఉన్న ఎస్ఆర్ వంశీధర్ గౌడ్ ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది డీఎస్పీ వెంకటేశులుకు శుభాకాంక్షలు తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కలెక్టర్ విజయరామరాజు
- 'మిచాంగ్'బాధిత రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ



రైతులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ విజయరామరాజు

కడప సెవెన్‌రోడ్స్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కలెక్టర్ విజయరామరాజు పేర్కొన్నారు. మిచాంగ్ తుపానులో నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ము ఖాతాల్లో జమ చేశారు. ముఖ్యమంత్రి వీసీ అనంతరం జిల్లాకు మంజూరైన ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో లబ్ధి దారులకు కలెక్టర్ అందజేశారు. 2023 డిసెంబర్‌లో జిల్లాలో 'మిచాంగ్'తుపాను వల్ల 4,275 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. దీంతో 7,521 మంది నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.7,01,92,571 రైతుల ఖాతాల్లో సీఎం జమ చేశారు. అలాగే 169 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. దీనికి 254 మందికి రూ. 40,17,450లను ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన సలహా మండలి చైర్మన్ పి. శివప్రసాద్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఓబుల కొండారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రాజీవ్ మైఖేల్‌లు పాల్గొన్నారు.

పరిహారం అందడం సంతోషం



నేను 14 ఎకరాల్లో వరి పంట సాగు చేసాను. 'మిచాంగ్'తుపాను వల్ల దాదాపు 7 ఎకరాల పంట దెబ్బతింది. పంట నష్టం జరిగితే రెండు నెలలు తిరిగేలోపే ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే. గతంలో కూడా రెండు సార్లు పంట నష్ట పరిహారంతోపాటు నాలుగు సార్లు రైతు భరోసా సాయం కూడా అందింది.

– ఆర్. నాగేంద్ర ప్రసాద్, అలంఖాన్ పల్లె, కడప మండలం.

రైతన్నలకు మరింత ధీమా



ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సాయం రైతన్నలకు మరింత ధీమాను ఇస్తోంది. జగనన్న పాలన రామరాజ్యాన్ని తలపిస్తోంది. గతంలో వరిపంట నష్టానికి రూ.15 వేలతోపాటు పత్తి పంటకు కూడా ఇన్ పుట్ సబ్సిడీ పొందాను. ప్రస్తుతం 2 ఎకరాల వరి పంట, 3 ఎకరాల వేరుశెనగ నష్ట పరిహారం ప్రభుత్వం నుండి అందుకుంటున్నాను.

– ఎం. మాధవరెడ్డి, లింగాయపల్లె, వల్లూరు మండలం.

నష్టాల నుంచి బయటపడ్డా



నేను 12 ఎకరాల్లో వరిసాగు చేస్తే తుపాను కారణంగా పూర్తిగా పంట పాడైపోయింది. ఈ రోజు నష్టపరిహారం అందుకోవడం సంతోషంగా ఉంది. రాష్ట్ర రైతులు ఊహించనంతగా చెప్పిన దానికంటే అదనంగా సాయం అందిస్తుండటం మా అదృష్టం. జగనన్న ప్రభుత్వం వచ్చాక రైతులు దళారీ వ్యవస్థ నుండి పూర్తిగా బయట పడగలిగారు. జగనన్నకు రైతులమంతా రుణపడి ఉన్నాం.

– ఎస్.సుధాకర్‌రెడ్డి, కోట్లూరు, వల్లూరు మండలం

బాబు అబద్ధాలతో వస్తున్నాడు.. జాగ్రత్త

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి



ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను అందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : మరో మారు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు వస్తున్నాడు.. తస్మాత్ జాగ్రత్త అని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని 13వేల మందికి ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2020లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి తాను హాజరయ్యానన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో అమృతానగర్‌లో భూములు కొనుగోలు చేసి పేదలకు పట్టాలు ఇచ్చినట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వం పేదలకు సెంటు స్థలం కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో 24వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇందు కోసం రూ.200 కోట్లు వెచ్చించి భూములు కొనుగోలు చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.27వేల కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రూ.1000 పింఛన్ ఉండగా జగనన్న చెప్పిన తర్వాత ఎన్నికల సమయంలో రూ.2వేలకు పెంచారన్నారు.

ఇంగ్లీషు మీడియంను బాబు అడ్డుకున్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం జగనన్న ఇంగ్లీషు మీడియం ప్రవేశపెడితే దానిని అమలు కాకుండా చంద్రబాబు కోర్టు ద్వారా అడ్డుకున్నారని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. బైజూస్ విద్యావిధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో కరపత్రాలు తీసుకుని చంద్రబాబు, ఆ పార్టీ నేతలు ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. 2014లో ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయకపోవడంతోపాటు మేనిఫెస్టోను టీడీపీ వెబ్‌సైట్ నుంచి తొలగించారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు హామీలు అమలు చేయకపోగా ఆయనకు ఎల్లో మీడియా మద్దతు ఇస్తోందన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌తో పొత్తు పెట్టుకోగా పరోక్షంగా బీజేపీ నేతలు, కాంగ్రెస్ పార్టీ, ఎల్లో మీడియా మద్దతు ఇస్తోందన్నారు. అందరికి దీటుగా జగన్ ఒక్కడే నాయకుడని కొన్ని కోట్ల మంది అక్కచెల్లెమ్మలు స్టార్ క్యాంపెయినర్లుగా ఉంటూ జగనన్నకు అండగా నిలుస్తున్నారన్నారు. ఎంపీగా పోటీ చేసే తనకు, ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేసే రాచమల్లు శివప్రసాదరెడ్డికి, జగనన్నకు మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్‌ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మూడు ట్రాక్టర్ల పశుగ్రాసం దగ్ధం

పోరుమామిళ్ల : మండలంలోని బొప్పాపురం దళితవాడకు చెందిన చాటకొండు చపాన య్యకు చెందిన గడ్డివామి బుధవారం సాయం త్రం దగ్ధమైంది. పశువుల మేత కోసం నిల్వ చేసుకున్న మూడు ట్రాక్టర్ల గడ్డి కాలిపోవడంతో ఆ కుటుంబం బోరున విలపిస్తోంది. గడ్డివామి పక్కనే ఉన్న జమ్ముకు నిప్పంటించడంతో ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో భళా



రాష్ట్ర స్థాయిలో టాప్ 10 లోపు నిలిచిన స్మార్ట్ ఫ్లోర్ కీనర్ ప్రాజెక్టు

కడప ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించడానికి విజయవా డలోని మురళీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిం చిన ఎంటర్ ప్రెన్యూర్ మైండ్‌సెట్ డెవలప్‌మెం ట్ రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు జిల్లా నుంచి ప్రాజె క్టులు ఎంపికయ్యాయి. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఇలియాజ్ తయారుచేసిన స్మార్ట్ ఫ్లోర్ క్లీనర్ ప్రాజెక్టు ఎంపికైంది. ఈ పరికరం ద్వారా డస్టును క్లీన్ చేయడం, స్ప్రే చేయడం, వైపింగ్ తోపాటు డ్రై చేయడం లాంటి పనులన్నీ ఎలా చేయవచ్చో విద్యార్థి వివరించారు. వనిపెంట పాఠశాల విద్యార్థులు హర్షిత, గాయత్రి, త్రివేణి అగరబత్తీలు, సుగంధ ద్రవ్యాలను ఉపయోగిం చి దోమలను పారద్రోలే బత్తీలను, వివిధ రకా లైన అల్లికలను తయారుచేసి వాటిని ఏ విధం గా మార్కెటింగ్ చేయవచ్చో ప్రాజెక్టు ద్వారా ద్వారా వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 52 ప్రాజె క్టులు ప్రదర్శించగా, టాప్ టెన్‌లో ఫ్లోర్‌కీనర్ ప్రాజెక్టు నిలిచిందని జిల్లా సైన్సు అధికారి మహేశ్వరెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సంబేపల్లె : చిత్తూరు–కర్నూలు జాతీయ రహ దారిపై గుట్టపల్లె సమీపంలో బుధవారం జరి గిన రోడ్డు ప్రమాదంలో నరసింహులు అనే వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు గుట్టపల్లెకి చెందిన నరసింహులు ద్వి చక్ర వాహనంలో రోడ్డు దాటుతుండగా గాలివీడు నుంచి తిరుపతికి వెళ్తున్న కారు ఢీ కొనడంతో గాయాలయ్యాయి. 108 వాహనం లో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

8న వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



బ్రహ్మంగారిమఠం



భక్తులకు ఏర్పాటు చేసిన చలువ పందిర్లు

- ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు ఉత్సవాలు
- రెండు రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులు

బ్రహ్మంగారిమఠం : భవిష్యత్ కాలజ్ఞాన కర్త పోతు లూరు వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబల కల్యాణ వేడుకలకు బ్రహ్మంగారి మఠం సిద్ధమ వుతోంది. ఈ నెల 7 వతేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండోమెంట్ ఏసీ శంకర్‌బాలా జీ, మేనేజర్ ఈశ్వరాచారి తెలిపారు. 8న మహా శివరాత్రి సందర్భంగా మహాశివరాత్రి సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబల కల్యాణం నిర్వహించనున్నారు.

ఇందులో భాగంగా 7న గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతం, నామ సంకీర్తన, అభిషేకం, 12 గంటలకు పూర్వపు మఠాధిపతులు, గోవింద స్వామి ధర్మపత్ని వీరపాపమాంబ ఆరాధన, 4 గంటలకు పురాణ కాలక్షేపం, రాత్రి 8గంటలకు కలశోత్సవం, 9 గంటలకు అంకురార్ప ణ10 గంటలకు హరికథ ఉంటాయి. 8న శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 12 గంటలకు దీక్షా బంధనాలం కారోత్సవం, 2 గంటలకు నామసంకీర్తన, 4 గంట లకు గుడి ఉత్సవం, 6 గంటలకు పండితులచే ఉప న్యాశం, రాత్రి 8 ఉభయదాతల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి కల్యాణం ఉంటాయి. రాత్రి 11 గంట లకు నరనందిని ఉత్సవం, 12 గంటల నుంచి జాగ రణ, 9వ తేదీన శనివారం ఉదయం 10 గంటలకు మోహినీ అలంకారోత్సవం, 12 గంటలకు నామ సంకీర్తన, 8 గంటలకు హరికథ, 9 గంటలకు నంది ఉత్సవం, 10వతేదీన ఆదివారం మహాప్రసాద విని యోగము. 11వ తేదీన సోమవారం వసంతోత్సవం ఉంటాయి.

ఏజీపీగా షమీఉల్లా ఖాన్

నందలూరు(రాజంపేట) : నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా షమీఉల్లాఖాన్ నియమి తులయ్యారు. షమీఉల్లాఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ అంజ్ జస్టిస్ రాష్ట్ర కార్యదర్శి జి సత్యప్రభాకర్ రావు నుం చి తనకు నియామక ఉత్తర్వులందాయని తెలిపారు.

రామయ్య సన్నిధిలో ఎస్బీఐ ఏజీఎం

ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒం టిమిట్ట కోదండరామస్వామిని బుధవారం అమ రావతి సర్కిల్ ఎస్‌బీఐ సీజీఎం నవీన్‌చంద్ర సతీస మేతంగా దర్శించుకున్నారు. ఈ గర్భాలయంలో మూలవిరాట్‌కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ సిబ్బంది స్థానిక రంగ మండపంలో నవీన్‌చంద్ర దంపతులను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఒంటిమిట్ట ఎస్‌బీఐ బ్రాంజ్ మేనేజర్ కవిత, ఆమె సిబ్బంది వారికి స్వామి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు.



సీజీఎంకు రామయ్య చిత్రపటాన్ని అందజేసి సత్కరిస్తున్న ఒంటిమిట్ట ఎస్‌బీఐ మేనేజర్ కవిత

నవశకం

వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా లభించని సర్టిఫికెట్లు నేడు జగనన్న సురక్ష ద్వారా సత్వరమే అందుతున్నాయి. దయనీయ స్థితిలో ఉన్న సర్కారు బడుల రూపు రేఖలు నాడు–నేడుతో ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. సొంతంగా సెంటు స్థలం కొనే స్థోమత లేక.. అద్దె చెల్లించలేక అవస్థలు పడుతున్న పేదల సొంతింటి కల సాకారమవుతోంది. వెరసి పేదల బతుకులు బాగుపడ్డాయని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



నా పేరు పుష్పలత. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దే శంతో జగనన్న కాలనీలో నాకు ఇళ్లు మం జూరు కావడం సంతోషంగా ఉంది. పట్టణం లోని రోటరీపురంలో అద్దె భవనంలో నివాసం ఉంటున్నా. గతంలో అనేక మార్లు దరఖాస్తు చేసుకున్నా ఇళ్లు మంజూరు కాలేదు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నా సొంతింటి కల నెరవేరింది. టైల రింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాను. సొంతింటి కల నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డికి నేను, నా కుటుంబం రుణపడి ఉంటాం.

– పుష్పలత, హౌసింగ్ లబ్ధిదారురాలు, పులివెందుల

అభ్యర్థుల ఎంపికలోనే టీడీపీకి ఓటమి



వైఎస్సార్ సమాధికి నివాళులర్పిస్తున్న ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి

- దేశంలోనే పులివెందులకు ప్రత్యేక గుర్తింపు
- మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి

చక్రాయపేట / వేంపల్లె : అభ్యర్థులను ఎంపిక చేసు కోవడ లోనే తెలుగు దేశం పార్టీ ఘోరంగా ఓడిపో యిందని మాజీ ఎమ్మెల్సీ ఎస్వీ సతీష్‌కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన తర్వాత తొలిసా రిగా ఇడుపులపాయలోని దివంగత మహానేత వైఎస్.రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి గెస్ట్ హౌస్ వద్ద మండల ఇన్‌చార్జి వైఎస్.కొండారెడ్డితో కలిసి కేకు కట్ చేసి జన్మదిన వేడుక జరుపుకొన్నారు. అనంతరం కార్యక ర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిల గెలుపును ఆపడం ఎవరితరం కాదని, నామినేషన్ వేసి ఇంట్లో కూర్చున్నా గెలుస్తారని చెప్పారు. అయితే చేసే కృ షి వారికి భారీ మెజారిటీ ఇవ్వడానికేనని చెప్పారు. తన అనుచరులను కూడా వైఎస్ఆర్‌సీపీలో చేర్పి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. పులివెందుల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింద న్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని తెలిపారు. జగనన్న సామాన్యు లకు టికెట్లు ఇస్తుంటే చంద్రబాబు డబ్బులే కొల మానంగా పెట్టుకొని టికెట్లు ఇస్తున్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎం పీపీ మాధవీ బాలకృష్ణ, పులివెందుల నియోజ కవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసు బ్బయ్య, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో వంద కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

పెద్దముడియం : మండలంలోని నెమళ్లదిన్నె గ్రామం లో వంద కుటుంబాల జనం బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీ లకుడు సంబటూరు ప్రసాద్ రెడ్డిలు కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో నెమళ్లదిన్నె గ్రామానికి చెందిన పోరెడ్డి తులసిరెడ్డి, ఓబులం సుదర్శన్ రెడ్డి, ఓబులం సుధాకర్ రెడ్డితో పాటు వారి అనుచరులు వంద కు9టుంబాల జనం ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బా రెడ్డి మాట్లాడుతూ గతం లో అధికారంలో ఉన్న చంద్రబాబు హామీలు నెరవే ర్చకుండా ప్రజలను మోసగించారని, మళ్లీ ఇప్పుడు సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను దగా చేస్తున్నార న్నారు. ఇచ్చిన హామీలన్ని అమలు చేసి పేదల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్ణారెడ్డి, ఈశ్వర రామిరెడ్డి, సుధీర్ రెడ్డి, నారాయణరెడ్డి, క్రిష్ణారెడ్డి, మల్లారెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

కష్టానికి గుర్తింపే మహిళా దినోత్సవం



సభలో మాట్లాడుతున్న ఏఈటీ సభ్యురాలు దీప్తి



సదస్సుకు హాజరైన అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థినులు

రాజంపేట : ఎందరో వనితల కష్టానికే గుర్తింపే అం తర్జాతీయ మహిళా దినోత్సవమని ఏఐటీఎస్, అన్న మాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మెంబర్(ఏఈటీ) చొప్పా దీప్తి అన్నారు. 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఏఐటీఎస్ గార్డెన్‌లో బుధవారం రాత్రి ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ దినోత్సవ ప్రధానలక్ష్యమ న్నారు.వైఎస్సార్ కడప జిల్లా డీఈవో ఎం.అనురాధ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకమన్నారు. డీఎఫ్ఓ టి.నా గమణేశ్వరి మాట్లాడుతూ నేటి సమాజంలో మహి ళలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాల న్నారు. వైవీయూ ప్రొఫెసర్ చంద్రమతి శంకర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వారిని గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అనంతరం అతిథు లను ఏఐటీఎస్ యాజమాన్యం శాలువా కప్పి ఘనం గా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమం లో అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా.స్వర్ణలత, పీజీ కాలేజ్ ఆఫ్ కంప్యూటర్ స్టడీస్ సమతా నాయుడు, ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, పరిపాలనాధికారి సుబ్బారెడ్డి, ఆచార్యులు, అధ్యాపకులు. విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్మికుడు అదృశ్యం

మదనపల్లె : వెల్డింగ్ కార్మికుడు అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ వలీబాషు తెలిపారు. పట్టణంలోని దేవళం వీధిలో నివాసముంటున్న ఖాదర్‌వలి కుమారుడు మహబూబ్ బాషా(44), ఆనంద్ బాబు భారత్ ఇంజనీరింగ్ వర్క్స్ షాపులో వెల్డింగ్ కార్మికుడిగా పని చేస్తున్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం పలుచోట్ల అప్పులు చేశాడు. ఇటీవల రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికమ య్యాయి. ఈ నేపథ్యంలో ఈనెల 4న ఉదయం షాపుకు వెళ్తున్నానని ఇంటి నుం చి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో ఐదో తేదీన రాత్రి అతని భార్య ఫరానా వన్ టౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంగమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



గంగమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె : అనంతపురం గంగమ్మ దేవత ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామంలో గం గమ్మ తల్లి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా అనంతపురం గంగమ్మతల్లికి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి రెడ్డయ్యలతో కలిసి పూజలు నిర్వహించారు. అనం తరం నిర్వాహకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కోర్కెలు తీర్చే దేవతగా అనంతపురం గంగమ్మ తల్లి విరాజిల్లుతోందన్నారు. ఆల యాన్ని రాయలసీమ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలన్నారు. అనంతరం ఈ నెల 11, 12వ తేదీలలో జరిగే అమ్మవారి జాతర మహోత్సవ పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ చైర్మన్ మురికినాటి రెడ్డయ్య, గడ్డం జనార్దన్ రెడ్డి, సామాల నరసింహారెడ్డి, రాజబాబు, రాజారెడ్డి, ఆనంద విజయ్ కుమార్, మోహన్ కుమార్, గణపతి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, ఓబులేశు, గంగరాజు, నాగార్జున, గం గయ్య పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం..

అనంతపురం గంగమ్మ తల్లి ఆలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా రెడ్డయ్య, సభ్యులు కలిసి గంగమ్మ తల్లికి ఎదురుగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, సర్పంచులు వెంకట నారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డిల సమక్షంలో ఆలయ ప్రత్యేక అధికారి రవీంద్రరాజు ప్రమాణ స్వీకారం చేయించారు.

శైవ క్షేత్రాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా

ఏపీఎస్‌పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ సుబ్బరాజు

కడప కార్పొరేషన్ : మహా శివరాత్రి నేపథ్యంలో ఉమ్మడి వైఎస్సార్ జిల్లాలోని శైవ క్షేత్రాలకు నాణ్య మైన విద్యుత్తు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకో వాలని ఏపీఎస్‌పీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ సుబ్బరాజు ఆదేశించారు. స్థానిక ఎన్‌జీవో కాలనీలోని సబ్ స్టేషన్‌ను బుధవారం ఆయన పరిశీ లించారు. అనంతరం విద్యుత్ భవన్‌లోని సమావేశ మందిరంలో కడప డివిజన్ అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ విద్యుత్తు ప్రమాదాలపై సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. పది, ఇంటర్ పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో సరఫరాలో అంతరా యాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యధికంగా పేరుకుపోయిన బకాయిల వసూళ్లలో రాజీ వద్ద న్నారు. కొత్త వ్యవసాయ సర్వీసుల విషయంలో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.. కడప డివిజన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు తగ్గిం చాలని అధికారులకు సూచించారు. విద్యుత్తు సేవలు నిర్దేశిత సమయంలో పూర్తి చేయకపోతే సం బంధిత అధికారులు పరిహారం చెల్లించాల్సి ఉం టుందని హెచ్చరించారు. పగటిపూట ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఎస్ రమణ, మధు, యల్. నరసింహ ప్రసాద్, ఎస్ హరిసేవ్య నాయక్, డిఇఇలు, ఏఇలు పాల్గొన్నారు.

బీజేపీని ఇంటికి సాగనంపుదాం



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు పేర్కొ న్నారు. నగరంలోని రహమతీయా ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి కడప జిల్లా సీపీఐ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో లౌకిక రాజ్య పరిరక్షణకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం కనుమరుగై రాచరిక వ్యవస్థ మొదలవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం వైఫల్యాలను అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి చంద్ర, అన్నమయ్య జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి పి మహేష్, నగర కార్యదర్శి యన్. వెంకటశివ, ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సభ్యులు రామయ్య, నాగసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బంధువులే... రాబందులయ్యారు

అమ్మా, నాన్న లేరు.. అక్క పెళ్లి చేసుకుని వెళ్లిపోయింది. అన్న కొద్ది రోజులుగా కనిపించకుండా పోయాడు. బంధువులకు అన్నపై ఉన్న కోపం.. చెల్లిపై ద్వేషంగా మారింది. ఇంకేముంది బంధువులే రాబందులై చెవిటి, మూగ సమస్యతో బాధపడుతున్న దివ్యాంగురాలిపై కనీస కనికరం లేకుండా ఇంటిలో నుంచి గెంటేశారు. సామాన్లు బయటపడేశారు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లె మండలంలో జరిగింది.



బయటకు గెంటివేసి తాళం వేయడంతో దిగాలుగా నిలబడిన రజిత

- దివ్యాంగురాలిని ఇంట్లో నుంచి గెంటేసిన వైనం
- గ్రామానికి చేరుకుని.. పోలీసుల విచారణ

మదనపల్లె : మండలంలోని సీటీఎం (చిన్నతి ప్పసముద్రం) గ్రామానికి చెందిన రామకృష్ణ రమాదేవి దంపతుల కుమార్తె రజిత (17) చెవిటి, మూగ సమస్యలతో బాధపడుతోంది. కొన్ని సం వత్సరాల క్రితం తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. అక్క వివాహం చేసుకుని వెళ్లిపో యింది. రజిత, ఆమె అన్న కిరణ్‌కు నిలువ నీడ లేకుండా పోయింది. దీంతో స్థానికుడైన శివ తన ఇంటిని రజిత, కిరణ్‌లు తల దాచుకునేందుకు ఉచితంగా ఇచ్చాడు. ఈ క్రమంలో ఏడాది కిందట కిరణ్ పెద్దనాన్న కొడుకు కుమార్‌కు చెందిన ద్వి చక్ర వాహనం అగ్నికి ఆహుతైంది. ఇందులో కిరణ్ ప్రమేయం ఉన్నట్లు అనుమానించారు. అప్పటి నుంచి అన్నా, చెల్లెల్లను వేధించారు. కొన్ని రోజుల కిందటి నుంచి కిరణ్ కనిపించకుం డా పోయాడు. ఈ క్రమంలో బుధవారం సాయం త్రం కుమార్, అతని భార్య, కుటుంబ సభ్యులు రజిత నివసిస్తున్న ఇంటికి చేరుకుని ఆమెను బలవంతంగా బయటకు గెంటివేసి తాళం వేశారు. దివ్యాంగురాలిపై కనికరం లేకుండా కర్క శంగా ప్రవర్తించారు. ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక కన్నీటి పర్యంతమైన రజిత దిగాలుగా ఇంటి ముందు నిలబడిపోయింది. ఈ విషయం సామా జిక మాధ్యమాల ద్వారా తెలియడంతో స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ వెంకటేష్, సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని విచారించారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన కుమార్, అతడి కుటుంబసభ్యులను తాలూకా పోలీసు స్టేషన్‌కు తరలించారు. కేసు విచారిస్తున్నట్లు తెలిపారు.